




# తొలి సమయం
దిన పత్రిక
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 09 గురువారం 09-01-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..


## కార్యకర్తలను పట్టించుకోండి!

### మంత్రుల పనితీరుపై ఎమ్మెల్యేలు.. ఎమ్మెల్యేల తీరుపై కార్యకర్తలు హ్యాపీగా లేరు

**అందరూ పనితీరును మెరుగుపరచుకోవాలి.. సంక్షేమ కార్యక్రమాల అమలు బాగుంది**

**ప్రచారం ప్రజల్లోకి వెళ్లేలా పీసీసీ చూడాలి.. పీఏసీ భేటీలో కేసీ వేణుగోపాల్ నిర్దేశం**

**నెలలో కమిటీల నిర్మాణం.. త్వరలో నామినేటెడ్ పోస్టుల భర్తీకి పీఏసీ నిర్ణయం**

**హైదరాబాద్, జనవరి 8:** "అధికారం వచ్చి ఏడాది గడిచింది. మీరు పదవులు అనుభవిస్తున్నారు. ఇకనైనా పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కార్యకర్తలకు న్యాయం చేయండి.. వారిని కాపాడుకోండి. మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసి వారికి అవకాశం కల్పించండి" అని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్.. టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో కాంగ్రెస్ నేతలకు దిశానిర్దేశం చేశారు. మంత్రులు తమ పనితీరును మెరుగు పరుచుకోవాలని, వారి పనితీరుకు సంబంధించిన పూర్తి సమాచారం తన వద్ద ఉందని అన్నారు. మంత్రుల పనితీరు పట్ల ఎమ్మెల్యేలు, ఎమ్మెల్యేల పనితీరు పట్ల పార్టీ కార్యకర్తలూ సంతోషంగా లేరని తెలిపారు. దీనిని సరిదిద్దుకోవాలని సూచించారు. గాంధీభవన్‌లో వారానికోసారి నిర్వహిస్తున్న 'మంత్రితో ముఖాముఖి' కార్యక్రమాన్ని జిల్లాల్లోనూ నెలకోసారి నిర్వహించాలన్నారు.

ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు, కార్యకర్తలకు దగ్గర కావాలన్నారు. ఏడాది కాలంలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి, పీఏసీ సభ్యులు వివరించగా.. వాటి అమలుతీరుపై వేణుగోపాల్ సంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లడంలేదని, పార్టీ సోషల్ మీడియా వింగ్ ఏం చేస్తోందని ప్రశ్నించారు. దీనిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యాచరణను అమలు చేయాల్సిందిగా పీసీసీకి సూచించారు. ఇక 2025 సంవత్సరాన్ని పార్టీ సంస్థాగత నిర్మాణ సంవత్సరంగా తీసుకోవాలని వేణుగోపాల్ అన్నారు. బ్లాక్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణాన్ని త్వరితగతిన



ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన సూచన మేరకు నెల రోజుల్లో ఈ కమిటీలను వేయాలని, త్వరితగతిన నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని పీఏసీ నిర్ణయించింది. ప్రతి నెలా పీఏసీ సమావేశం నిర్వహించాలన్న నిర్ణయమూ జరిగింది. కాగా, స్థానిక సంస్థల ఎన్నికల్లోపే ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని, లేదంటే ఆ ఎన్నికలపై దీని ప్రభావం పడే అవకాశం ఉందని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ పీఏసీ సమావేశంలో అభిప్రాయపడ్డారు. కాగా, ఏడాదిపాటు సంవిధాన్ బచావ్ కార్యక్రమాలు తీసుకోవాలని ఇటీవల సీడబ్ల్యూసీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాన్ని కేసీ వేణుగోపాల్.. పీఏసీలో వివరించారు. దీనికి సంబంధించిన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అయితే ఈ నెల 26 నుంచి 28 మధ్యలో హైదరాబాద్‌లో సంవిధాన్ బచావ్ ర్యాలీని నిర్వహిస్తామని, దానికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్‌గాంధీ సమయం ఇవ్వాలని పీఏసీ సభ్యులు కోరారు. దీనిపై వారిని సంప్రదిస్తానని వేణుగోపాల్ చెప్పారు.

## నెలాఖరులోగా పదోన్నతులు, బదిలీలు

**నీటి పారుదల శాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం**

**కలకాలం గుర్తుండే ప్రాజెక్టులు కట్టాలి : ఇంజనీర్లతో మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్/పంజాగుట్ట, జనవరి 8:** బీఆర్ఎస్ పాలనలో నీటిపారుదల శాఖ గాడి తప్పిందని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఆరోపించారు. ఏడాదిగా దాన్ని సరి చేసే ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. నెలాఖరులోగా అన్ని స్థాయిల్లో పదోన్నతులు కల్పించి, బదిలీల ప్రక్రియ పూర్తి చేస్తామని పేర్కొన్నారు. పోస్టింగ్ ఇచ్చిన చోటే విధులు నిర్వర్తించాలని, పోస్టింగ్‌ల కోసం మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ తిరగరాదని ఇంజనీర్లకు సూచించారు. కలకాలం గుర్తుండే ప్రాజెక్టులను కట్టేందుకు కృషి చేయాలని ఉద్బోధించారు. జలసౌధలో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ డైరీ, క్యాలెండర్‌ను బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇంజనీర్ల సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి... ఉపశమనం కల్పించే చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులున్నా తనను సంప్రదించాలని, 24 గంటలూ అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వం అనాలోచితంగా స్వల్పకాలిక వ్యవధిలో తీర్చేలా అధిక వడ్డీతో ప్రాజెక్టులకు రుణాలు తెచ్చిందని గుర్తు చేశారు. స్వల్పకాలిక రుణాలను దీర్ఘకాలిక రుణాలుగా మార్చుకుని, రుణ చెల్లింపు భారం తగ్గించుకుంటున్నామని తెలిపారు. కాగా, నాలుగేళ్లుగా టీఏ బిల్లులు విడుదల కావడం లేదని, తక్షణమే చెల్లింపులు జరిగేలా చూడాలని టీజీవో అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు కోరారు. పోస్టింగ్ వచ్చినప్పటి నుంచి తమకు జీతాలు రావడం లేదని, తమ సమస్యను పరిష్కరించాలని 130 మంది ఏఈఈలు బుధవారం మంత్రి ఉత్తమ్‌ను కలిసి విన్నవించారు. దీనిపై స్పందించిన మంత్రి.. సీఎస్ శాంతికుమారికి ఫోన్ చేసి, ఆ 130 మంది ఇంజనీర్ల వేతనాలకు సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరారు. కాగా, రాష్ట్రపతి ఉత్తర్వులకు విరుద్ధంగా పోస్టింగ్‌లు పొందారన్న ఆరోపణల నేపథ్యంలో వీరికి జీతాలను నిలిపివేశారు.

**ఎస్‌హెచ్‌జీలకు సౌర విద్యుత్తు ప్లాంట్లు..**

## త్వరలో టెండర్ల ఖరారు

**భవంతులపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలి: భట్టి విక్రమార్క**



**హైదరాబాద్, జనవరి 8:** మహిళా స్వయం సహాయక సంఘాల(ఎసహెచ్‌జీ) ద్వారా ఏర్పాటు చేసే సౌర విద్యుత్తు ప్లాంట్ల టెండర్లను త్వరలో ఖరారు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం ఎస్‌హెచ్‌జీల ద్వారా విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయించే కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ ప్లాంట్ల ద్వారా మొదటి దశలో 1000 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయాలన్నది లక్ష్యమని, దీనికి సంబంధించి ఇంధన శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖల మధ్య ఒప్పందం కుదిరిందని తెలిపారు. ఈ పథకంపై బుధవారం ప్రజాభవన్‌లో మంత్రులు సీతక్క, కొండా సురేఖలతో కలిసి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సౌర విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటుకు అనువైన ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు. ప్లాంట్ల కోసం రుణాల విషయంలో బ్యాంకు అధికారులతో సమన్వయం చేయాలన్నారు. ఇప్పటికే ప్లాంట్ల ఏర్పాటుకు తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల సంస్థ(టీజీ రెడ్‌కో) టెండర్లను ఆహ్వానించిందని, త్వరలో వీటిని ఖరారు చేస్తామని చెప్పారు. హైదరాబాద్‌లోని భారీ భవంతులపై సౌర విద్యుత్తు ప్లాంట్లను ఏర్పాటు చేయించే దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. 'పీఎం కుసుమ్' పథకంలో భాగంగా రైతులు 2 మెగావాట్ల వరకు సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసుకునే అవకాశముందని, ఈ దిశగా రైతులను చైతన్యం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. దీని కోసం టీజీ రెడ్‌కో పోర్టల్ ద్వారా రైతులు దరఖాస్తు చేసుకునేలా చూడాలని డిప్యూటీ సీఎం సూచించారు.

## రేవంత్.. నన్నేం పీకలేవ్!

**- లొట్టపీసు కేసు.. లొట్టపీసు ముఖ్యమంత్రి - ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు పోరాడాలి: కేటీఆర్**



**హైదరాబాద్, జనవరి 8:** 'ఎన్నో ఎదుర్కొని ఇక్కడి దాకా వచ్చాం. రేవంత్ రెడ్డీ.. కుట్ర కేసులు, కక్షపూరిత చర్యలతో నన్నేం పీకలేవ్' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ పెట్టినప్పుడున్న పరిస్థితి, తెలంగాణ ఉద్యమకారులు పడిన ఇబ్బందులు, అమరవీరుల త్యాగాలతో పోల్చితే తనకొచ్చిందేమీ ఇబ్బంది కాదన్నారు. బుధవారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ 2025 డైరీని మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ తనపై పెట్టిన కేసు గురించి పార్టీ శ్రేణులు ఆలోచించాల్సిన అవసరం లేదని, పార్టీ లీగల్ సెల్ ద్వారా న్యాయ పోరాటం చేస్తానని చెప్పారు. రైతులు, ప్రజలను మోసగిస్తున్న కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ శ్రేణులు పోరాడాలని, ఈ ఏడాదిని పోరాట నామ సంవత్సరం చేద్దామన్నారు. ఫార్ములా–ఈ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది ప్రతీకార ధోరణేనని ప్రజలు అనుకుంటున్నారని చెప్పారు. ఫార్ములా–ఈ 'ఒక లొట్టపీసు కేసు.. ఆయనొక లొట్టపీసు ముఖ్యమంత్రి' అని విమర్శించారు. 'చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ తయారుచేసిన సైనికుడిని.. కేసీఆర్ రక్తం పంచుకొని పుట్టిన కొడుకుని.. ఈ అక్రమ కేసులకు భయపడతానా?' అని అన్నారు. తమ భూమి గుంజుకోవద్దన్నందుకు లగచర్ల రైతులను 40 రోజులు అక్రమంగా జైల్లో పెట్టిన దానితో పోలిస్తే తనపై కేసు పెద్దదేం కాదన్నారు. రైతులు, ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు. తెలంగాణలో మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తున్నామని కాంగ్రెస్ నేతలు ఢిల్లీలోనూ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు.

ఈ ఏడాదంతా రైతన్నలకు, తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు గురించి, ప్రభుత్వం చేస్తున్న అప్పులు, తప్పులు, మోసాలు, సాగునీటి ప్రాజెక్టులపై చేస్తున్న దుష్ప్రచారం గురించి మాట్లాడదామన్నారు. అంతేకానీ తనపై పెట్టిన అక్రమ కేసు గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని చెప్పారు. కాగా, కేటీఆర్ ఫార్ములా–ఈ కేసులో విచారణ నిమిత్తం గురువారం ఉదయం 10 గంటలకు ఏసీబీ కార్యాలయానికి వెళ్లనున్నారు.

**అక్రమ కేసులు తప్ప ఏం చేశావ్ రేవంత్?: హరీశ్**

ప్రభుత్వ వైఫల్యాలను నిలదీస్తున్న వారిపై సీఎం రేవంత్ రెడ్డి అక్రమ కేసులు బనాయిస్తున్నారని హరీశ్ రావు ఆరోపించారు. 'అక్రమ కేసులు తప్ప రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేదేమైనా ఉందా? కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల పరిస్థితి ఏమైంద'ని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి సర్కార్ గ్రాఫ్ రోజురోజుకు పడిపోతోందని, ప్రజల్లో మరింత బలహీనపడతానన్న భయంతో కేటీఆర్‌పై కుట్రపూరితంగా లొట్టపీసు కేసు బనాయించారని విమర్శించారు. పార్టీ మొత్తం కేటీఆర్ వెంట ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు అమలు చేయమంటే.. డబ్బుల్లేవంటున్న సీఎం తన కుటుంబ సభ్యుల భూములకు వేల కోట్లు ఖర్చుపెట్టి కల్వకుర్తి దాకా ఆరు లేన్ల రోడ్లు వేసుకుంటున్నారని ఆరోపించారు. ఆసరా పింఛన్లకు, రైతుబంధుకు మాత్రం పైసల్లేవంటున్నారని చెప్పారు.

**రోడ్డు ప్రమాద బాధితులకు**

## నగదు రహిత చికిత్స

**- వారం పాటు రూ.1.5 లక్షల వరకు చికిత్స ఖర్చును కేంద్రం భరిస్తుంది : గడ్కరీ వెల్లడి**

న్యూఢిల్లీ, జనవరి 8: రోడ్డు ప్రమాద బాధితులకు నగదురహిత చికిత్స పథకం ఇక దేశమంతా అమలవుతుందని కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తెలిపారు. ఇప్పటి వరకు ఆరు రాష్ట్రాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలు చేసిన ఈపథకాన్ని అన్ని రాష్ట్రాలకూ విస్తరించనున్నామని చెప్పారు. ఏడు రోజుల పాటు రూ.లక్షన్నర వరకు చికిత్స ఖర్చును ప్రభుత్వం భరిస్తుందని చెప్పారు. ఆస్పత్రిలో చేరి, ప్రమాదం జరిగిన 24 గంటల్లోపు పోలీసులకు సమాచారంఅందించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. 'హిట్ అండ్ రన్' (గుర్తుతెలియని వాహనాలు ఢీకొన్న) కేసుల్లో మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల నష్ట పరిహారం ఇస్తామని గడ్కరీ తెలిపారు. మంగళవారం ఢిల్లీలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల రవాణా శాఖ మంత్రులు, కార్యదర్శులతో సమావేశం అనంతరం నగదురహిత చికిత్స పథకాన్ని ప్రకటించారు. గత ఏడాది రోడ్డు ప్రమాదాల్లో లక్షా 80 వేల మంది చనిపోయారని చెప్పారు. ఇందులో 30 వేల మంది హెల్మెట్లు ధరించకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోయారన్నారు. 66 శాతం ప్రమాదాల్లో బాధితులు 18 నుంచి 34 ఏళ్లలోపు వయస్కులని వివరించారు. విద్యా సంస్థల లోపలికి వెళ్లే, బయటికొచ్చే ప్రదేశాల వద్ద సరైన ఏర్పాట్లు లేకపోవడం వల్ల జరిగిన ప్రమాదాల్లో 10 వేల మంది పిల్లలు



మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కూల్ బస్సులు, ఆటోల ప్రమాదాలకు కారణాలను గుర్తించామని, వాటిని నివారించడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. రోడ్డు భద్రత అంశంపై రాష్ట్రాల మంత్రులు, కార్యదర్శులతో చర్చించామన్నారు. భారీ వాహనాలకు ఎలక్ట్రానిక్ స్టెబిలిటీ కంట్రోల్, ఎమర్జెన్సీ బ్రేకింగ్, డ్రైవర్ కునికిపాట్లు పడుతుంటే హెచ్చరించే వ్యవస్థ వంటివాటిని తప్పనిసరి చేస్తామని తెలిపారు. కాగా, రోడ్డు భద్రతను పెంపొందించేందుకు కేంద్రం రూ.4,500 కోట్లతో దేశవ్యాప్తంగా డ్రైవింగ్ శిక్షణా కేంద్రాలు, ఆటోమేటెడ్ టెస్టింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

## భారత భూభాగాన్ని ఎవరూ ఆక్రమించలేదు: బీఎస్ఎఫ్



**న్యూఢిల్లీ, జనవరి 8:** అంతర్జాతీయ సరిహద్దు వెంబడి 5 కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని బంగ్లాదేశ్ ఆక్రమించిందన్న వార్తలను భారత సరిహద్దు భద్రతా దళం (బీఎసఎస్) కొట్టిపారేసింది. బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ (బీజీబీ) దళాలు 5 కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని తమ అధీనంలోకి తీసుకున్నాయంటూ బంగ్లా మీడియాలో వార్తలు వచ్చాయి. అవన్నీ పూర్తిగా బాధ్యతారహిత, నిరాధారమైన కట్టు కథలని బీఎసఎఫ్ పేర్కొంది. "ఉత్తర 24 పరగణాల జిల్లా, రాంఘాట్ గ్రామంలోని బాగ్దా బ్లాక్‌లో ఉన్న భూభాగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు కొడలియా నదీ తీరం నుంచి వెళుతుంది. ఇరువైపులా కచ్చితమైన హద్దులను గుర్తించి స్తంభాలు పాతి, కంచె వేసి ఉంది. ఈ సరిహద్దు వెంట బీఎసఎఫ్ గస్తీలో ఎలాంటి మార్పు జరగలేదు" అని బీఎసఎఫ్ అధికారిక ప్రకటనలో తెలిపింది. భారత భూభాగాన్ని ఎవరూ ఒక్క అంగుళం కూడా తీసుకోలేదని, తీసుకోలేరని స్పష్టం చేసింది. బంగ్లాదేశ్‌కు చెందిన మీడియాలోని కొన్ని వర్గాలు కల్పిత కథనాలను ప్రచారం చేస్తున్నాయని ఆరోపించింది.

# గురుదేవ్ విద్యాలయంలో వ్యక్తిత్వ వికాస తరగతులు

**వ్యాఖ్యాతగా పాల్గొన్న మోటివేషనల్ స్పీకర్, జవ్వాది వెంకటేశ్వర బాబు**

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న చర్ల మండల ఎంఈఓ వెంకటరమణ**




**తొలి సమయం,చర్ల జనవరి 08**

చర్ల మండలంలోని గురుదేవ్ విద్యాలయంలో బుధవారం మీకోసం మేమున్నాం కమిటీ వారి ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ వ్యక్తిత్వ వికాస తరగతులకు ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, సర్టిఫైడ్ ట్రైనర్ , బంగారు పతక గ్రహీత, రిటైర్డ్ ఆర్టిసి డిపో మేనేజర్ అయినటువంటి జవ్వాది వెంకటేశ్వర బాబు పాల్గొనడం జరిగింది జవ్వాది వెంకటేశ్వర బాబు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో అనేక ఒత్తిడిలకు లోను అవుతూ ఉంటారని ఈ ఒత్తిడిలను అధిగమించడము ఎలా అని విద్యార్థులకు అర్థమే రీతిలో చెప్పడం జరిగినది.విద్యార్థులు ఒత్తిడి కి లోను కాకుండా ఎలా చదువు కోవాలో చదువుకున్న చదువుకు భవిష్యత్తులో ఎలాంటి ఉద్యోగ అవకాశాలు వస్తాయో ఏ ఏ కోర్స్ లో చేరాలో అనే వాటిపై అవగాహన కల్పించారు. అదేవిధంగా విద్యార్థినీ విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ యొక్క అభిప్రాయాలను పిల్లల మీద రుద్దటం వలన వారికి ఇష్టం లేని కోర్స్ లో జాయిన్ చేయటం వలన వారు పరీక్షల సమయంలో ఎక్కువ ఒత్తిడికి లోను అయి మానసిక ఆందోళన చెందుతూ కొంతమంది విద్యార్థులు బలవన్ మరణాలకి పాల్పడుతున్నారని అది సరి కాదని విద్యార్థినీ విద్యార్థులకు తల్లిదండ్రులు తమ పిల్లల అభిప్రాయాలను కూడా గౌరవిస్తూ వారికి ఇష్టమైన కోర్స్ లో జాయిన్ చేసి వారి యొక్క ఆలోచనలకు అనుగుణంగా భవిష్యత్ ప్రణాళికలను రూపుదిద్దెలా కృషి చేయాలని పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కాకుండా ప్రశాంత వాతావరణం కలిగేలాగా తలిదండ్రులు ప్రముఖ పాత్ర వహించాలని ప్రత్యేక శ్రద్ధ చూపించాలని అన్నారు. కేవలం విద్యార్థిని విద్యార్థులకు తల్లిదండ్రులు విద్యార్థులకు వచ్చే మార్కుల పైనే మాత్రమే దృష్టిలో ఉంచుకోకుండా వారి యొక్క మానసిక పరిస్థితిని అర్థం చేసుకుని వారికి ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే లాగా చొరవ చూపాలని అన్నారు. ఈ విధంగా తల్లిదండ్రులు ఎప్పుడైతే వాళ్ళ పిల్లలతో ఉంటారో చాలా వరకు పిల్లలు పరీక్షల సమయంలో పరీక్షలు రాసే సమయంలో ఒత్తిడికి లోను కాకుండా మంచిగా తమ పరీక్షలు రాసే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ సందర్భంలో చర్ల మండలం ఎంఈఓ వెంకటరమణ మాట్లాడుతూ శ్రద్ధగా విద్యార్థిని విద్యార్థులు చదువుకున్నట్లయితేతన భవిష్యత్తుకు బంగారు బాటలు నిర్మించుకుంటారని కేవలం బట్టి పట్టి చదవటమే కాకుండా ఏం చదువుతున్నాము అని అర్థం చేసుకొని చదివిన ట్లయితే మనకి అది భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడుతుంది అని కనుక ప్రతి విద్యార్థినీ విద్యార్థులు తమ యొక్క భవిష్యత్తును కేవలం విద్యతోనే తీర్చిదిద్దుకోగలరని శ్రద్ధగా చదువుకున్నట్లయితే ఉన్నత శిఖరాలు కూడా వెళ్ళే అవకాశం ఉంటుందని చెప్పారు.ఇదేవిధంగా మీకోసం మేమున్నాం కమిటీ చైర్మన్ డాక్టర్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పిల్లలు శ్రద్ధగా చదువుకొని వారి భవిష్యత్తుని బంగారు కాంతులతో తీర్చిదిద్దుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గురుదేవ్ విద్యాలయం ప్రధానోపాధ్యాయులు గిరి ప్రసాద్ మరియు మేమున్నాం సంస్థ చైర్మన్ డా" లయన్ నీలి ప్రకాష్‌లు ప్రారంభోపన్యాసం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పరిటాల రమణ, సంఘ సేవకులు పరుచూరి మనోహర్ ప్రసాద్, దొడ్డి తాతారావు, గొట్టిపాటి శ్రీనివాసరావు, సొల్లంగి నాగేశ్వరరావు, కొమరవరపు రవి, పాత్రికేయులుదొడ్డ ప్రభుదాస్,జవ్వాదిమురళీకృష్ణ, తిరువాయిపాటి రాజేష్, గూబ సురేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగం కల్పించిన ఐదు జస్ట్ షెడ్యూల్ లను పటిష్టంగా అమలు చేయాలి

**భూమిపుత్ర ఆదివాసి సంఘం. రాష్ట్ర అధ్యక్షులు. పూనం రామచంద్ర రావు**




**తొలి సమయం, ములుగు జనవరి 08**

బుధవారం నాడు వెంకటాపురం మండల కేంద్రంలో కాపెడు గ్రౌండ్ ప్రాంగణంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టీబీ ఎ ఎస్ ఆధ్వర్యంలో ఆదివాసి హక్కులు చట్టాలు పై అవగాహన సదస్సు ను ముందుగా ఆదివాసి పోరాట యోధులకు వాసం లక్ష్మయ్య, గొంది శేషగిరిరావు గ్రామ పెద్దలు కొబ్బరికాయ కొట్టి నివాళులర్పించారు. అనంతరం ఆదివాసి హక్కులు చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్ర రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివాసీల హక్కులు చట్టాలపై ఆదివాసీ యువతకు వివరించడం జరిగింది.ప్రతి ఆదివాసి యువతీ యువకులు ఆదివాసి సమాజంపై హక్కులు చట్టాల పైన పూర్తి అవగాహన కలిగి ఉండాలని అలాగే పాలక ప్రభుత్వాలు ఆదివాసులకు చేసే మోసాన్ని తెలుసుకొని ఆదివాసి ప్రజలు చైతన్యవంతులు కావాలని ఆయన అన్నారు భారత రాజ్యాంగంలో ఆదివాసీలకు 5 ,6 షెడ్యూల్లో కల్పించినటువంటి హక్కులను పాలక ప్రభుత్వాలు అమలు పరచకుండా పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని ఆయన మండిపడినారు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి అధికారులు ఐటిడిఏ పిఓ జిల్లా కలెక్టర్ లు ఆదివాసి చట్టాలను పటిష్టంగా అమలు జరిగే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. 1 / 59 1 /70 ఎల్ టి ఆర్ భూ బదలాయింపు నిషేధిత చట్టాలు ఏజెన్సీ ప్రాంతంలో ఉల్లంఘన జరుగుతున్నదని దేనికి ప్రధాన కారణం బాధ్యత వహించాలని ఆయన అన్నారు. ఆదివాసీలు గొరిల్లా లాంటి ఉద్యమ పోరాటాలు చేసి సాధించిన చట్టాలను ఉల్లంఘన జరుగుతుంటే ఆదివాసి ప్రజలు చైతన్యవంతులై వాటిని కాపాడుకోవాల్సినటువంటి అవసరం ఉందని హితవు పలికారు.ఈ సమావేశంలో పూనెం మునేశ్వరరావు, ములుగు జిల్లా కన్వీనర్ చింత సోమరాజు, తుడుం దెబ్బ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు తాటి నరసింహారావు,సీనియర్ నాయకులు తాటి లక్ష్మణ్, మండల అధ్యక్షులు కోరం ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి పూనెం నాగరాజ్, మండల ఉపాధ్యక్షులు మద్ద నర్సింలు,వాజేడు మండల అధ్యక్షులు మడకం గణేష్, వాజేడు మండల ప్రధాన కార్యదర్శి కారం సందీప్, వాజేడు మండల ఉపాధ్యక్షులు గుర్రం సాయి, మండల కార్యదర్శి పూణే ఉషారాణి,గుడ్డే స్వరూప, ఇరుప లక్ష్మి,వాసం రాధ,పూనెం సాయి చరణ్, పపవన్ కుమార్,జజ్జరి మల్లయ్య,యాలం సుధాకర్, మడకం సమ్మయ్య,పోడం రాజేష్, మండల కార్యదర్శి వాసం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## వేములవాడలో హిటాచి ఏటీఎంను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**తొలి సమయం,వేములవాడ, జనవరి 08**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని యూనియన్ కు సమీపంలో (టెంపుల్ రోడ్డు) ఏటీఎంను బుధవారం స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా హిటాచి ఏటీఎం ఏర్పాటు చేసుకున్న ఎడ్ల కణయ్ కుమార్ అనే యువకుడిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా ఏటీఎం ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఉదయం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎ ఎమ్ సి వైస్ చైర్మన్ కనికారపు రాకేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగుల రాము గౌడ్,నేరళ్ళ శ్రీధర్ గౌడ్, అంబటి చందు యాదవ్,పబ్బ శ్రీనాథ్ గౌడ్,పోతుగంటి వెంకన్న,బంధు మిత్రులు,కౌన్సిలర్స్ నిమ్మశెట్టి విజయ్,గోలి మహేష్ లు పాల్గొన్నారు.







# అటవీ శాఖా కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవాలి

**అటవీ శాఖా అక్రమ భూ కబ్జాలు షెడ్యూల్ ఏరియాలో చెల్లవు**

**ప్రభుత్వ భూములను రక్షించడం లో రెవిన్యూ శాఖా పూర్తిగా విఫలం అయింది**

**ప్రభుత్వ భూములు లేకపోతె విద్యా సంస్థలను ఎక్కడ నిర్మిస్తారు**



**తొలి సమయం, ములుగు జనవరి 08**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం షెడ్యూల్ ప్రాంత భూములను రక్షించడం లో రెవిన్యూ శాఖలు పూర్తిగా విఫలం అయ్యాయని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆరోపించింది. ప్రభుత్వ భూములన్నీ అటవీ శాఖా ఒక వైపు ఆక్రమిస్తూ ఉంటే, మరో ప్రక్క వలస గిరిజనేతరులు ఆక్రమించు కుంటున్నారని పేర్కొన్నారు. ఏ జే ఏ సి తరుపున ఎన్నో రోజులుగా రెవిన్యూ, అటవీ శాఖల జాయింట్ సర్వే నిర్వహించాలని కోరగా ఎట్టకేలకు బుధవారం తూ తూ మంత్రంగా సర్వే నెంబర్ 27 లో సర్వే నిర్వహించినారని ఉయిక శంకర్, కొర్స నర్సింహా మూర్తి, పూనెం సాయి తెలిపారు. వందలాది ఎకరాల ప్రభుత్వ భూములను అటవీ శాఖా తమ ఇష్టాను సారంగా ఆక్రమించారని మండిపడ్డారు. వెంకటాపురం మండలానికి ఇంటిగ్రెటెడ్ పాఠశాల, గిరిజన గురుకులం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు వస్తే మండల కేంద్రంలో ఎక్కడ భూమి లేదని తహసీల్దార్ చెప్పడం సిగ్గు చేటు అన్నారు. అక్రమంగా అటవీ శాఖా, వలస గిరిజనేతరుల కబ్జాలో ఉన్న ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు లేవని గిరిజన గురుకుల పాఠశాలను వాజేడు మండలానికి తరలించడం పైన ఏ జే ఏ సి నాయకులు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గిరిజన ప్రాంతం లో గిరిజనుల విద్యాభివృద్ధి కోసం వచ్చిన గిరిజన గురుకులానికి స్థలం లేదనడం ఏమిటని తహసీల్దార్ ని ప్రశ్నించారు. గిరిజనులను విద్యకి దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు . అటవీ శాఖా అధికారులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి మా భూమి అని బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్ట్ ఏ, పార్ట్ బి లు ఉత్తరం వైపున్న రిజర్వుడ్ ఫారెస్ట్ అన్నారు. ఇది మాత్రమే గెజిట్ అయిందన్నారు. ఆ గెజిట్ రికార్డ్స్ తెచ్చి దక్షణం వైపున్న ప్రభుత్వ భూమికి సంబంధించింది అని అటవీ శాఖా అధికారులు బుక్కాయిస్తూ ఉన్నారని అన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత చట్టాలకు విరుద్ధంగా 27 సర్వే నెంబర్ భూమిని కబ్జా చేసినట్టు తెలిపారు. షెడ్యూల్డ్ భూములను ఇతరలకు బదలాయించాలి అంటే పెసా గ్రామసభ అనుమతి అవసరం తప్పనిసరి అన్నారు. ఇలాంటి దుశ్చర్యలను ఎల్ టి ఆర్ చట్టం ఒప్పుకోదని వివరించారు. సమతా జడ్జిమెంట్ లో సర్వోన్నత న్యాయస్థానం రాజ్యాంగాన్ని వ్యాఖ్యనిస్తూ షెడ్యూల్ ఏరియాలో ఎటువంటి భూ బదలాయింపులు చెల్లవని తెలిపినట్లు నాయకులు గుర్తు చేశారు. అభివృద్ధి లో భాగంగా భవన నిర్మాణాలు అవసరం అనివార్యం అన్నారు. విద్యాసంస్థల నిర్మాణానికి యాభై ఎకరాల ప్రభుత్వ భూమి 27 సర్వే నెంబర్ లో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెసా గ్రామసభ ఆమోదం లేకుండా ఎల్ టి ఆర్ చట్టానికి వ్యతిరేఖంగా అటవీ శాఖా తీసుకున్న వందలాది ఎకరాల భూములను తక్షణమే వెనక్కి తీసుకొని రేపటి అవసరాలకు వినియోగించాలని ప్రభుత్వాన్ని కోరినారు. అటవీ శాఖా అక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను తక్షణమే వెనక్కి ఇవ్వకపోతే ప్రత్యక్ష పోరాటాలకు సిద్ధం అవుతామని ఏ జే ఏ సి నాయకులు హెచ్చరించారు. కొమరం భీమ్ కాలనీ ఆదివాసీల భూములను తీసుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకో బోమని అన్నారు.జి ఎస్పీ కార్యనిర్వాహన జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్, ఏ ఎన్ ఎస్ మండల ఉపాధ్యక్షులు కుంజ మహేష్,

## వనవాసి పరిషత్ కి మిక్సి వితరణ




**తొలి సమయం,చర్ల,జనవరి 08**

చర్ల వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ది నిలయం కు బుధవారం ప్రభుత్వ ఉపాధ్యాయులు బందా రమేష్ - స్వరూప రాణి దంపతులు రూ. 5 వేల విలువ చేసే మిక్సీ అందచేసారు. బుధవారం విద్యార్ది నిలయంలో జరిగిన కార్యక్రమంలో రమేష్ దంపతులు నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి కు అందచేసారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఇక్కడి విద్యార్దులు క్రమ శిక్షణకు మారుపేరని ప్రశంసించారు. మారుమూల గ్రామాల నుండి వచ్చి ఇక్కడ విద్యాబుద్ధులు నేర్చుకోవడం గర్వకారణమని అన్నారు. విద్యపై దృష్టి సారించి ఉన్నత స్దితికి చేరుకోవాలని అన్నారు. చదువుతోనే భవిష్యత్ ఉంటుందని, ప్రతి ఒక్కరూ కష్టపడి చదవి తల్లితండ్రుల కళలను సాకారం చేయాలని అన్నారు. కార్యక్రమంలో వనవాసీ ప్రాంత మహిళా సహ ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, ప్రఛండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, ఉపాద్యక్షులు జవ్వాది మురళీకృష్ణ, సహాయ కార్యదర్శి గోగికార్ రాంలక్ష్మణ్, సభ్యురాలు శ్రీదేవి పాల్గొన్నారు.

## కరీంనగర్ ఎంజెపి గురుకుల పాఠశాల సందర్శన

**ఫుడ్ పాయిజన్ సంఘటనపై ఆరా**

**తొలి సమయం, కరీంనగర్ జనవరి 08**



కరీంనగర్ పట్టణంలోని శర్మ నగర్ లో గల మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ 33 మందికి కాగా వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందనీ స్పెషల్ ఆఫీసర్ కే వేణుగోపాల్ తెలిపారు. బుధవారం రోజు తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ)రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, తెలంగాణ గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటి రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ లు కలిసి ఎం జె పి గురుకుల స్పెషల్ ఆఫీసర్ తో చర్చించడం జరిగింది.ఇప్పటికి అందరు విద్యార్థులు కోలుకున్నట్లు స్పెషల్ ఆఫీసర్ తెలిపారు. అలాగే ఏడుగురు విద్యార్థులు హాస్టల్లో ఉన్నారని, మిగతా 26 మంది విద్యార్థులను వారి తల్లిదండ్రులు వచ్చి ఇంటికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలని చెప్పడం జరిగింది అన్నారు.ఈ సంఘటన ఎలా జరిగిందో... డాక్టర్లు ఫుడ్ శాంపిల్స్ ను పరీక్షకు పంపినట్లు తెలిపారు.ఈ సంఘటనపై తాము ఎం జె పి గురుకుల జాయింట్ సెక్రెటరీ శ్యామ్ లాల్ ప్రసాద్ దృష్టికి తీసుకుపోదామని చెప్పడం జరిగింది అన్నారు.

## ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్ల ఆవిష్కరణ

**ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలి ఎం ఈ ఓ సత్యనారాయణ**

**తొలి సమయం,ఎల్కతుర్తి, జనవరి 8**




తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘం రూపొందించిన క్యాలెండర్ ని ఎల్కతుర్తి మండల కేంద్రంలో విద్యా వనరుల కేంద్రం లో ఎం ఈ ఓ సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి సారయ్య, సదానందం, జిల్లా బాధ్యులు కుమార స్వామి,హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ జిల్లా బాధ్యులు కుమారస్వామి, హరికృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో మా సంఘం ఎప్పుడు ముందుండి పోరాడుతుంది దీనికై అందరూ ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. అదేవిధంగా ఉద్యోగులకు ఇవ్వవలసిన పిఆర్సి నీ వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను వెంటనే చెల్లించాలని పెండింగ్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

## దళిత వికలాంగురాలు ఇల్లు కూల్చివేత

**ఇల్లు కూల్చిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి**

**బొల్లె పోగు సత్యనారాయణ**





**తొలి సమయం,ఎల్కతుర్తి జనవరి 08**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని తను కొనుగోలు చేసిన భూమిలో రేకుల షెడ్డుతో ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్నటువంటి ఇంటిని ట్రాక్టరుతో నేల కూల్చిన సురవరం బుచ్చిరెడ్డి కుమారుడు సూరవరం తిరుపతిరెడ్డి, కూతురు శృతి రెడ్డి, కటుకూరి అల్లుడు రాంభూపాల్ రెడ్డి,కటుకూరి సీతారాం రెడ్డి, ముగ్గురి తోపాటు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు పట్టపగలు దళిత వికలాంగురాలు అయిన బొల్లెపోగు లలిత ఇంటిని మేము లేని టైంలో మా పరిచయస్తులు ఎండి సలీం ఇంటిలో ఉండగా ఇల్లు కూల్చడానికి వచ్చిన వారిని ప్రాధేపూర్వకంగా ఆగమని అడిగిన బయటనే ఉండి ట్రాక్టర్ తో కుల గోడుతుంటే భయపడి బయటకు పరువు తీసినాము.దౌర్జన్యంగా నేల మట్టం చేసారు. పై ముగ్గురి నుండి నాకు నా కుటుంబానికి ప్రాణభయం ఉన్నది కావునా పై వ్యక్తుల నుండి మా కుటుంబానికి ప్రాణ రక్షణ కొరకు మీ పత్రికా విలేకరుల ద్వారా అధికారులు పూర్తి సహాయ సహకారాలతో రక్షణ కల్పించి నా ఇంటిని పునర్నిర్మానం చేయించి పై వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని కోరారు.

## వెన్నంపల్లిలో మహిళా సోలార్ ప్లాంట్ స్థల పరిశీలన

**తొలి సమయం, సైదాపూర్ /జనవరి 08**



మండలంలోని వెన్నంపల్లి గ్రామంలోని మత్స్యగిరింద్రస్వామి ఆలయం గుట్ట వద్ద మహిళా సోలార్ ప్లాంట్ యూనిట్ ఏర్పాటు కోసం డిఆర్డీఓ శ్రీధర్ తహశీల్దార్ మంజుల,ఎంపీడీఓ యాదగిరి లతో కలిసి బుదవారం గుట్ట వద్ద వెన్నంపల్లి గ్రామ శివారు ప్రభుత్వ భూమి సర్వే నెం 427 (గుట్ట )స్థల పరిశీలన చేశారు.కాగా తెలంగాణ ప్రభుత్వం స్వశక్తి మహిళ లతో సోలార్ యూనిట్ లు ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు కార్యక్రమం చేపట్టుతుంది.ఇక్కడ ఆర్ ఐ ప్రదీప్,ఎపిఎం చెన్నబోయిన కుమారస్వామి,ఏపీఓ రాణి,సీసీ రమేశ్,మండల సమాఖ్య అధ్యక్షురాలు సమ్మ రజిత,పంచాయితీ కార్యదర్శి హరీష్,కారోబార్ రాజేందర్,విఓఏ జుబేదా బేగం,సరోజన, మహిళలు,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట జర్నలిస్ట్ వ్యవస్థ కంపు

## ఎవరి ప్రయోజనం కోసం ఈ పాపం

**జిల్లా యేతరులకు జర్నలిస్ట్ ముసుగులో ఇండ్ల స్థలాలు ఇవ్వడం చట్ట విరుద్ధం..**

**వారి వారి మండలాల్లో జర్నలిస్ట్ లకు నివేషణ స్థలాలు ఇవ్వడం పరిపాటి**

**అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్ట్ సంఘాలు త్రయంగా ఏర్పడి బీపీల్ నామ్స్ నీళ్లు ఒదులోద్దు..**

**నిజమైన జర్నలిస్ట్ లకు ఉద్దేశ్య పూర్వకంగా అన్యాయం చెయ్యడం అనర్ధం..**

**సీనియర్ జర్నలిస్ట్ లారా మీ మౌనం మానుకోట కు మంచిది కాదు బావి తరాలకు దిశా నిర్దేశ్యతను చూపండి**


**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 8:**
పెద్ద పెద్ద చదువులు, ఎమ్మెస్సీలు బీఈడీ లు చదివి చదువులు సత్తుబండలై 30 నుండి 40 సంవత్సరాల వరకు వైవాహిక జీవితానికి నోచుకోక, యువ తరం నిరుద్యోగాన్ని భరిస్తున్నారు.. మెదడుకు తగ్గ ఉద్యోగాన్ని ప్రైవేటు సెక్టార్లలో ప్రయత్నాలు చేస్తున్నారు. అలాంటి వారంతా జర్నలిస్టు ఫీల్డ్ కు వచ్చే విధంగా ప్రభుత్వాలు అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాలు మౌలిక మైన చర్యలు తీసుకొవాలి. నిరుద్యోగులకు కొంత ఊరట లభిస్తోంది..

**వృత్తులు పోతున్నాయి**

కొన్ని వృత్తులు పూర్తిగా విలుప్తం అవుతున్నాయి, వాళ్ళు అంతా గ్రామాలు, మండలాల్లో వాళ్ళ వాళ్ళ స్థాయికి తగ్గ ఇండ్లు కూడ కలిగి ఉంటారు, జర్నలిస్ట్ సంఘాలు, సంఘ నాయకులు వీళ్ళ లో ఉండే నిస్సాహయ స్థితిని బురిడీ మాటలతో ట్రాప్ చేస్తున్నారు. జిల్లా కేంద్రం లో ఇల్లు డుబుల్ బెడ్ రూమ్. ప్రతి రోజు ఎక్కడో ఒక్కడ టెంట్ కింద భోజనం. పండుగ పబ్బలకు ఇనాంలు అంటూ స్వర్గం చూపేడుతున్నారు, ఈ మధ్య కాలం లో 58 మందికి ఏ రూల్స్ నిబంధనలకు నీళ్లు ఒదిలారు, ఇంప్లుయెన్సీ తో దర్జాగా జిల్లా కేంద్రం లో ఉత్తుత్తి గాళ్ళకు ప్రభుత్వ భూమిని పంచిపెట్టారు.

దీంట్లో శాస్త్రియత లేదు.జిల్లా కేంద్రం లో 12లక్షలు విలువ చేసే ప్లాట్స్ ను సంఘాలు నాయకులు ఇప్పించారు, కనుక జిల్లా కేంద్రం లో సంఘాలకు భలే బలే క్రేజీ ఒచ్చింది అనే టాక్ నడుస్తోంది మానుకోట రాజకీయ నాయకులకు, వేదికలకు, జన సమీకరణ కోసం జనం లాంటి జనాన్ని రప్పించుకోవడానికి. జర్నలిస్ట్ నాయకులకు సైగ చేస్తే చాలు వంద మంది అవలీలగా డ్యూయల్ గా పనికి వచ్చే జర్నలిస్ట్ మిత్రులు పుట్ట పగిలి చీమలు వచ్చినట్లు వస్తున్నారు..అధికారులు, ప్రజా ప్రతినిధులు, జర్నలిస్ట్ లు త్రయంగా ఏర్పడి బీపీల్ నామ్స్ కు నీళ్లు వొదిలారు అనే టాక్ ప్రజల్లోకి బలంగా వెళ్ళింది, ఫలితంగా..పట్టుమని రెండు ఏండ్లు జిల్లా కేంద్రం లో పనిచేయని ఇల్లందు వ్యక్తికి ప్లాట్, కురవిలో బినామీ పేర్ల పై ప్లాట్ తీసుకున్నాయనకు ఇక్కడ ప్లాట్, ఎక్కడో వర్ధన్న పేట ఆయనకు ఇక్కడ ప్లాట్. సంస్థ లను బురిడీ కొట్టించి ఫేక్ పేపర్స్ తొ అక్రి డేషన్ కొట్టిన దొంగలకు ప్లాట్, మీసాలు మొలవని పెల్లి కాని పిల్లలకు ప్లాట్, ఒక్కడు రెండు సార్లు తీసుకున్నోడు పిియ్యి తినే కాకి లాగ ప్లాటు, బయ్యారం మండలం వాళ్లకు ప్లాట్లు, మానుకోట లో పౌర సమాజం జిల్లా కేంద్రం లో జర్లలిస్ట్ ప్లాట్స్ ఇవ్వడాన్ని అశ్చర్యంగా, ఆసక్తిగా గమనిస్తున్నారని అధికరులు గమనించాలి.. ప్రజా ప్రతినిధులు పాద రసం లాంటి వాళ్ళు.జర్నలిస్ట్ లకు అప్పనంగా ప్రభుత్వ భూమిని ఇవ్వడం లో ఎవరె వరి ప్రయోజనం ఏమిటి అనేది అధికారులు తెలుసు కుంటే మంచిది అనే అభిప్రయాలు కొనసాగుతున్నాయి.

ముక్యంగా జిల్లా కేంద్రం లో పనిచేసే లోకల్ జర్నలిస్ట్ మిత్రులు మోకరిల్లి ప్లాట్స్ తీసుకోవడానికి అలవాటు పడకుండ హక్కుగా.కష్టపడి తీసుకోవాలి అనే విమర్శలు ఉన్నాయి.. కొరివి మిత్రుడు ఇక్కడ రెండు సార్లు తీసుకున్నాడు.. మానుకోట మిత్రునికి కొరివిలో ప్లాట్స్ ఇస్తారా!అనే ప్రశ్న మానుకోట మండలం, జిల్లాకేంద్రములో ఆధార్ కార్డు ఉన్నోళ్లు ప్రశ్నించు కోవాలి. 58మందిది,ఏజిల్లా, ఏ ఊరు, ఏ మండలం మెన్షన్ చెయ్యలేదు. ఇవ్వాళ ఉండి రేపు పోయే సంస్థల పేర్లు, సెల్ నంబర్లు లబ్ది దారుల పేర్లు మాత్రమే రాసి వీరంతా మానుకోట జిల్లా అని లిస్టులో పొందు పరుచడం వెనుక ఉన్న వ్యవహారం ఏమిటీ అనే ప్రశ్నలు, అనుమానాలకు తావిస్తోంది,వీళ్ళ ఆధార్ కార్డ్స్ తొ పనిలేకుండా గుడ్డిగా ఇచ్చారు. మానుకోట చరిత్రకు సంబందించిన జర్నలిస్టులు కాకుండా అడ్డగోలు విధానాన్ని ఎమ్మార్వో ఆఫీస్ లో భద్ర పరుచడం దారుణం అనే విమర్శలు అభిప్రయాలు జిల్లా కేంద్రంలో సర్వత్రా వైరల్ అవుతున్నాయి. 58మంది జర్నలిస్తుల కార్డ్స్ సంస్థలు, యాజమాన్యాలతో ఎంక్వయిరీ చెయ్యాలి.. లబ్ది దారుల అక్రి కార్డ్స్ ఫ్రెష్ ణా!జమానావా పరిశీలన చెయ్యాలి, మర్డర్ లు మాన బంగాలు, అప్పులు, ఎగవేతలు,ఫోక్సో కేసులు రౌడీ షీటర్స్,బెల్ట్ షాప్ లోళ్ళు, వడ్డీ వ్యాపారులు, సెటిల్ మెంట్ బ్యాచ్ లు రాజకీయపార్టీలకార్యకర్తలు, ఇతర వ్యాపకలతో పూటుగా సంపాదించి రెవిన్యూ అధికారులను బుట్టలో వేసుకొని ఈనామ్ భూములసర్వే నంబర్స్ మార్చి రాత్రి రాత్రి కోటేశ్వర్లు అయి, సంఘాల తో మంటకాగుతూ. జర్నలిస్ట్ ముసుగు వేసుకున్న క్రిమినల్ గాళ్ళను ఎలిమినేట్ చెయ్యాలి..ఎలాంటి వాళ్లంతా ఎస్పీ ప్రెస్ మీట్ లో పోలీస్ లతో కరచాలనాలు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు అనేది గమనార్హం,స్టోఫ్ రిపోర్టర్స్ కు మినిమం డిగ్రీ ఉండాలి, అన్యాయం జరిగిన జర్నలిస్టులు చేతులు కట్టుకొని కూర్చుంటారు అని అధికారులు అనుకుంటేపొరపాటు తస్మాత్ జాగ్రత్త అధికారుల్లారా!



| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | AB News | JELLI SRAVAN KUMAR | J.Peddulu | Correspondent | District(Mahabubabad) | 9963093817 | MHBD03 |
| 35 | AB News | JERIPOTHULA MADHU | J.Muthaiah | Correspondent cum Cameraman | District(Mahabubabad) | 9603038101 | MHBD03 |
| 36 | Jai Telangana TV | PADMAM VIKRANTH | P.Bikshapathi | Correspondent | District | 9059340246 | MHBD02 |
| 37 | Jai Telangana TV (INB News) | ALAKUNTLA SRINIVAS | A.Saraiah | Reporter | District(Mahabubabad) | 9502826960 | MHBD03 |
| 38 | Ma Telangana TV | KARAM JEEVAN | K.Upender | Reporter | District(Mahabubabad) | 7997573538 | MHBD03 |
| 39 | News 9 Today | CHIRRAGONI UDAYDHEER | Ch.Venkateswarlu | Reporter | District(Mahabubabad) | 9676331676 | MHBD03 |
| 40 | Sakshi | EERAGANI BIKSHAM | E.Ramachandru | Staff Reporter | District(Mahabubabad) | 9603462487 | MHBD0 |
| 41 | Bahujana TV News | CHATLA.KIRAN KUMAR | Ch.Venkataiah | Correspondent | District(Mahabubabad) | 9951612232 | MHBD03 |
| 42 | Sri Maruthi Digital Cable Netw | INJAMURI VISHNU KUMAR | I.Venkata Ramanaiah | Correspondent cum Cameraman | District | 9490337465 | MHBD02 |
| 43 | Bathukamma TV | NALLAKUNTLA KARUNAKAR | N.Ramaiah | Reporter | District(Mahabubabad) | 9441111929 | MHBD03 |
| 44 | News 9 Today | POTHUGANTI SATHISH | P.Upendrachary | Correspondent cum Cameraman | District(Mahabubabad) | 9989166605 | MHBD03 |
| 45 | PRASARA BHAR | SOMA PURUSHOTHAM | S.Rangaiah | STAFF REPORTER | District(Mahabubabad) | 9440120561 | MHBD02 |
| 46 | 6Tv | Burra Purnachander Rao | B.Venkata Narasaiah | Cameramen | District(Mahabubabad) | 9246669993 | MHBD03 |
| | News | LETHAKULA Gopi | L.Venkanna | Reporter | District(Mahabubabad) | 9000287517 | HDQS032 |



# రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను

# స్థానిక సమస్యలను పరిష్కరించాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్

**తొలి సమయం మహబూబాబాద్ జనవరి 8:**
రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సి పి ఏం జిల్లా కార్యదర్శి డిమాండ్ చేసారు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది .ఈ సందర్భంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ గత నెల డిసెంబర్ 8వ తారీకు నుండి 20వ తారీకు వరకు 12 రోజులపాటు 36 వార్డులలో 36 దళాలు వేసుకొని ఇంటింటికి సిపిఎం. సమస్యల అధ్యయనం చేయడం జరిగింది. ప్రజల స్పందన బాగా ఉందని ఇచ్చిన హామీలు ఏది కూడా పూర్తిగా అమలు కావడం లేదని స్థానిక సమస్యలు పరిష్కరించడంలో మున్సిపాలిటీ అధికారులు ప్రజా ప్రతినిధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా ప్రజలు ఇబ్బంది పడుతున్నటు వంటి సమస్యలు. మహబూబాబాద్ పట్టణంలో చిరు వ్యాపారులు పేదలు రోడ్ల పక్కన నేల మీద పండ్లు కూరగాయలు లాంటి చిన్న చిన్న వ్యాపారాలు పెట్టుకొని జీవిస్తున్నారు. వీరికి తొర్రూరు బస్టాండ్ స్థలము ఓసి క్లబ్ స్థలాన్ని కేటాయించి స్ట్రీట్ వెండర్ జోన్స్ గా అభివృద్ధి పరచాలి. పట్టణంలో పేదలు గత అనేక సంవత్సరాల నుంచి ఇల్లు కట్టుకొని నివసిస్తున్న ప్రతి ఇంటికి పట్టాలు. ఇంటి నెంబర్లు .రోడ్ల సైడ్ కాలువలు ఏర్పాటు చేయాలి. మహబూబాబాద్ మున్సిపాలిటీలో కలిసిన విలిన గ్రామాలకు ప్రత్యేక నిధులను కేటాయించి అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలి. మహబూబాబాద్ పట్టణం నుండి అంబేద్కర్ కాలనీ వరకు ఏటిగడ్డ నుండి గాంధీ పురం వరకు




ఫాతిమా స్కూల్ నుండి శనిగపురం వరకు డివైడర్స్ వేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి పట్టణ సుందరీకరణ జరగాలి. దరఖాస్తు చేసుకున్న పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు. రేషన్ కార్డులు. మహిళలకు 2500 రూపాయలు. వృద్ధులకు వికలాంగులకు వితంతువులకు పెన్షన్స్ డబుల్ పెంచి ఇవ్వాలి. మహబూబాబాద్ మున్సిపాలిటీ అయినందున జాతీయ ఉపాధి హామీ పథకం తీసివేశారు. కాబట్టి ఉపాధి హామీ పథకం లాంటి ప్రత్యేక పథకాన్ని తీసుకురావాలి. కొత్తగా నిర్మాణం చేసిన కూరగాయల మార్కెట్ మటన్ మార్కెట్ ను వెంటనే ప్రారంభం చేయాలి. అదేవిధంగా గాంధీ పార్కును మళ్లీ యధావిధిగా పునరుద్ధరించాలి. రైల్వే గేట్ పరిసర ప్రాంతాలలో రైల్వే ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. అదేవిధంగా రైల్వే బ్రిడ్జి శిథిలావస్థలో ఉంది కాబట్టి ఆ స్థలంలో కొత్త బ్రిడ్జిని నిర్మించాలి. పట్టణంలో మిషన్ భగీరథ పైప్లైన్ వేయనిచోట వెంటనే కొత్త పైపులైన్ వేయాలని డిమాండ్ చేశారు. లేనివిడల పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య. జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి. పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్. వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు. పట్టణ కమిటీ సభ్యులు దేవత్ హేమా నాయక్. చీపిరి యాకయ్య. కుమ్మరి కుంట్ల నాగన్న. చాగంటి భాగ్యమ్మ. బానోతు వెంకన్న. నక్క సైదులు. ఏరియా కమిటీ సభ్యులు యమగాని వెంకన్న. తోట శ్రీనివాస్. ఎస్ కే తజ్జు. బేతమల్ల విజయ .మందుల మహేందర్. తదితరులు పాల్గొన్నారు.

### డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల విద్యార్థులను అభినందించిన

## రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి




**తొలి సమయం, నర్సంపేట జనవరి 8:**
రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన లో డఫోడిల్స్ (సి.బి.ఎస్. సి) పాఠశాల విద్యార్థుల ప్రతిభ విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసి ప్రోత్సహిస్తేనే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి ఇండస్ట్రియల్ గ్రీన్ పార్కులోని ఎస్వీకేఎంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనను మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించి విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణానికి చెందిన డఫోడిల్స్ సి.బి.యస్. సి పాఠశాల” నుండి సుఫియాన్ నిర్వాహంచిన హైడ్రాలిక్ ఫ్లడ్ ప్రొటెక్షన్ ఫర్ హెూమ్స్ ప్రాజెక్టను ప్రత్యేకంగా ప్రరిశీలించి విద్యార్థి సుఫియాన్ అభినందనలు తెలిపి అనంతరం విద్యార్థికి సూచనలు సలహాలు అందించిన పాఠశాల కరస్పాండెంట్ చింతల నరెందర్ ,సాయి కిరణ్ రావు లను అభినందించారు.

## అక్షరాస్యత ఉద్యమంగా సాగాలి !

అక్షరాస్యత వందకు వందశాతం సాధిస్తే ఏ దేశమైనా అభివృద్దిలో దూసుకుని పోతుంది. అక్షరాస్యతతోనే సమాజ పురోగతి సాధ్యమవుతుంది. ఆరోగ్యపరంగా కూడా సమాజం బాగుపడుతుంది. ఏటా అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం జరుపుకుంటున్నా...లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు. అక్షరాస్యతను వ్యక్తులు, సంఘాలకు అందించటం లక్ష్యంగా పాలకులు ముందుకు సాగాల్సి ఉంది. అక్ష్యరాస్యతా ముఖ్య ఉద్దేశ్యం ఏంటంటే, ఇది పిల్లల విద్యపైనేగాకుండా, వయోజన విద్య మీద కూడా దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది.1965లో యునెస్కో ప్రతిపాదనతో సెప్టెంబర్ 8, 1966న మొట్టమొదటి సారిగా ప్రపంచ అక్షరాస్యత దినోత్సవం జరుపుకున్నారు. 2003-12 దశకంను యునైటెడ్ నేషన్స్ అక్షరాస్యత దశకంగా యునెస్కో ప్రకటించింది. ఆ దశకం అంతా లిటరసీ ఇనిషియేటివ్ ఫర్ ఎంపవర్‌మెంట్ పక్రియ ద్వారా అక్షరాస్యుల సంఖ్యను పెంచటానికి కృషి చేసింది. ఢాకాలో జరిగిన కార్యక్రమంలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా, యునెస్కో డైరెక్టర్ జెనరల్ ఇరిన బొకోవా కలసి 2014 యునెస్కో అంతర్జాతీయ అక్షరాస్యత బహుమతిని అందించారు. అంతర్జాతీయ అక్షరాస్యత దినం వేడుకలు వివిధ దేశాలలో ప్రత్యేక నేపథ్యాలుగా అందరికీ విద్య అనే లక్ష్యాలను చేరవేసే కృషి చేస్తున్నాయి. ఇతర యునైటెడ్ నేషన్స్ కార్యక్రమాలు యునైటెడ్ నేషన్స్ అక్షరాస్యత డికేడ్ నిర్వహిస్తున్నవి. మనదేశమే తీసుకుంటే ప్రభుత్వాలు విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయిస్తున్నాయి. వయోజనన విద్యావ్యాప్తకి గతంలో జరిగిన ప్రచారం కూడా జరగడం లేదు.నేటికీ ఉపాధ్యాయుల కొరత, పదోన్నతులు వంటి సమస్యలు తీర్చడం లేదు. ఈ దశలో విద్యారంగం పటిష్టత కోసం గతంలో చేసిన హామీలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. తెలంగాణలో కెజి టూ పిజి అన్న ప్రతిపాదన కోల్డ్ స్టోరేజీకి వెళ్లింది. ఉపాధ్యాయులు లేక నేటికీ తెరవని పాఠశాలలు కోకొల్లలు. గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయులు లేక అనేక స్కూళ్లు మూతపడి వున్నాయి. గిరిజన గ్రామాలకు నేటికీ రవాణా సౌకర్యం లేదు. వారికి కరెంట్ అంటే ఏమిటో తెలియదు. విద్యవైద్యం వారి దరికి చేరడం లేదు. కొన్నిచోట్ల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు, లెక్కలు, భౌతిక శాస్త్రం, సామాన్య శాస్త్రాలకు సబ్జెక్టు టీచర్లు లేరు. రాష్ట్రం లోని కొన్ని వేల స్కూళ్లు 5 తరగతులకు కలిపి ఒకే ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయి. విద్యలో తెలుగు రాష్ట్రాలు వెనకబడి పోవడానికి సరైన దృక్పథం, చిత్తశుద్ధి లేకపోవడంగా చూడాలి. ప్రభుత్వాల బాధ్యతా రాహిత్యం కారణంగా విద్యారంగం కుదేలవుతోంది. దేశవ్యాప్తంగా ఇదే దుస్థితి నెలకొంది. ఇకపోతే ఎపిలో ఇంగ్లీషు మాధ్యమంతో ముందుకు పోవాలని ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. తెలుగు మీడియం ఎందుకు వద్దని అడిగితే పేదలకు ఇంగ్లీషు వద్దా? అన్న చర్చ సాగింది. నాయకుల పిల్లలు ఇంగ్లీషులో చదువుకుంటుంటే పేదల పిల్లలు చదువు కోకూడదా? అన్న మౌళిక ప్రశ్నలు వచ్చాయి. డబ్బున్న వాళ్ళు లక్షల రూపాయలు పోసి ఇంగ్లీషులో చదువుకోగా, పేదలకు ప్రభుత్వం ఉచితంగా ఇంగ్లీషు చదువు చెప్పడం తప్పా? రీతిలో ప్రభుత్వం ముందుకు సాగుతోంది. ఇంగ్లీషు మాధ్యమం పెట్టడాన్ని ఎవరూ వ్యతిరేకించడం లేదు. తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయొద్దనే అడుగుతున్నారు. అయితే ఇంగ్లీష్ మీడియం ప్రకటించడానికి ముందు ఆ మేరకు స్కూళ్లను సిద్ధం చేసి టీచర్లను నియమించాల్సి ఉంది. ప్రకటనలు బాగున్నా ఆచరణలో పక్కా ప్రణాళిక ఉండాలి. మాధ్యమం గొడవ పక్కన పెట్టి పిల్లలందరికి విద్యను చేరువ చేసే కార్యక్రమం జరగాలి. ఏ ఒక్క పిల్లవాడు బడిబయట ఉండకుండా చూడాలి. అప్పుడు తెలుగా, ఇంగ్లీషా అన్న తర్కం చేయవచ్చు. మాతృభాష ద్వారానే జాతి సంస్కృతి, సాంప్రదాయాలు నిలబడ తాయని అందరి అభిప్రాయం. నిపుణులు కూడా మాతృభాషా బోధనే మేలంటున్నారు.

## గ్రామాల నిర్లక్ష్యంతోనే సమస్యలు

**విజయవాడ:** దేశ ఆర్థిక వ్యవస్థకు మూలాధారమైన గ్రామీణ ఆర్థిక వ్యవస్థ



బలోపేతంపై ప్రభుత్వాలు చిత్తశుద్ధిని ప్రదర్శించడం లేదు. గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు పెరిగితేనే జాతీయ అభివృద్ధి సాధ్యమన్న కనీస పరిజ్ఞానం పాలకులకు లేకుండా పోతోంది. వ్యవసాయం, అనుబంధ పరిశ్రమలను పెద్ద ఎత్తున్న ప్రోత్సహించే కార్యాక్రమాలు చేపట్టడం లేదు. దీంతో ఉద్యోగాల కోసం ప్తి ఒక్కరూ పట్టాణలపై ఆధారపడాల్సి వస్తుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటే దేశం బలంగా ఉంటుందన్నది చాణుక్యుడి కాలం నుంచి అమల్లో ఉంది. చాణుక్యుడు ఈ సూత్రం ఆధారంగానే గ్రామాలను బలోపేతం చేయాలని సూచించారు. ఆయన ఆర్థ శాస్త్రంలో ఎలాంటి ఆర్థిక వ్యవస్థ అవసరమో సూచించారు. ఎలాగైతే మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుందో తెలిపారు. కానీ పాలకులు దానిని పాఠ్యపుస్తకాల్లోంచి తీసేసారు. తమ మెదళ్లోంచి తీసేసారు. దాన్ని అమలు చేయాలన్న విషయాలను మరిచారు. నిజానికి దేశం బాగుడాలంటే గ్రామాలు బలపడాలి. గ్రామాలు ఆర్థికంగా వృద్ధి చెందాలి. వ్యవసాయం అందుకు ఆలంబన కావాలి. అన్నదాతలు ఆర్థికంగా బలపడితేనే అనుబంధ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతుంది. అయితే వ్యవసాయికంగా మనం పంటల ఉత్పత్తిలో చూపిస్తున్న శ్రద్ధ వ్యవసాయ అనుబంధరంగాల అభివృద్ధికి చర్యలు తీసుకోవడం లేదు. దీంతో అన్ని విధాలుగా మనమంతా అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఈ ఒక్క సూత్రాన్ని పాటిస్తే పంట ఉత్పత్తులతో పాటు..నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టడమే గాకుండా... గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడగలం. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగడం లేదు. దీనికితోడు గ్రామాల్లో ఏం జరగాల్లో ఇక్కడి నుంచి రిమోట్ ద్వారా నిర్దేశించడం, కేంద్రం ఇచ్చిన నిధులను పక్కదారి పట్టించడం వంటి చర్యల కారణంగా ఇంకా వలసలు పెరిగి పట్టణాలపై ప్రజలు ఆధారపడు తున్నారు. ఈ కారణంగానే గ్రామాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు రావడం లేదు. ఈ కారణంగానే గ్రామాల్లో కూలీల సమస్య తీవ్రంగా మారింది. గ్రామాలను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు పట్టణాలకు వలస వస్తున్నారు. దీంతో పట్టణాలపై భారం పడుతోంది. దీనిని ప్రభుత్వాలు గమనించడం లేదు. గ్రామీణ అర్థిక వ్యవస్థను బలోపేతానికి గ్రామాలు యూనిట్‌గా సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల అమలు జరగడం లేదు. అన్నీ సచివాలయం నుంచి సిఎం పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామాలకు కేంద్రం నుంచి వచ్చిన నిధులను మింగుతున్న వైనం సరికాదు. గ్రామాలపై ఇక్కడ పెత్తనం చేయడం వల్ల అవి అభివృద్ధి చెందడం లేదు. గ్రామాలను స్వయం సమృద్ధి సాధించేలా ప్రోత్సాహించాలే తప్ప కర్రపెత్తనం చేయడం సరికాదు. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేక పోవడంతో పాటు, సర్పంచ్‌లు కూడా బాధ్యతారహితంగా వ్యవహరించడం వల్ల గ్రామాల్లో పారిశుద్య కార్యక్రమాలు మొదలు ఇతరత్రా కార్యక్రామలు బలంగా ముందుకు సాగడంలేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యల కారణంగా గ్రామాల్లో లక్ష్యాన్ని సాధించడం లేదు. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. సర్పంచ్‌లకు అజమాయిషీ ఉండాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పంచాయతీల్లో జనాభాకు సరిపడా పారిశుధ్య కార్మికులు లేకపోవడంతో పల్లెలో పారిశుధ్యం పడకేసింది. ప్రధానంగా అన్ని పనులను ప్రభుత్వంమే చేస్తుందన్న ధీమాలో ప్రజలు ఉన్నారు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయార య్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. తాజాగా కరోనా ఇంకా విజృంభించడానికి పరిశుభ్రతా లోపం కూడా కారణంగా చూడాలి. కరోనాలాంటి వైరస్‌లను అరికట్టాలంటే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు,పొలం ప్రాంతాలు, గ్రామ శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. ప్రధానంగా పారిశుధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగత మైన శ్రద్ధకు సంబంధించినదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. వ్యక్తిగత మరుగదొడ్ల నిర్మాణాలు ఇంకా పూర్తి కావడం లేదు. కరోనా లాంటి వైరస్‌లు విజృంభించి అనారోగ్యాల బారిన పడుతున్నా ప్రజలు ఇందుకు కారణాలు అపరిశుభ్రత అని గ్రహించడం లేదు. గ్రామాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. మురుగునీరు ఎక్కడపడితే అక్కడ వచ్చి చేరుతోంది. పారిశుద్య కార్యక్రమాల్లో ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం కోసం తొలిసారిగా ఆర్థిక చేయూత ఇవ్వడం ద్వారా గ్రామాల్లో కొంత మార్పు కనిపిస్తోంది. అయితే ఇప్పటికీ పూర్తిస్థాయిలో దీని కార్యక్రమం సాగడం లేదు. ఆరుబయట మలవిసర్జన కారణంగా మనదేశంలో అనారోగ్యకర వాతావారణం ఎక్కువే. అలాగే వ్యాధుల సంక్రమణ, అంటువ్యాధుల వ్యాప్తి కూడా ఎక్కువే. దీనికి ప్రజలతో పాటు ప్రభుత్వాల వైఫల్యం కూడా ఉంది. గ్రామ స్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం లేదు. వారికి ఆర్థిక స్వేచ్ఛను ఇవ్వడం లేదు. ఇకపోతే అనేక పథకాలకు ఆర్థిక చేయూత నిచ్చినా గ్రామాల్లో ప్రజల్లో పెద్దగా స్పందన రావడం లేదు. సర్పంచ్‌లకు బాధ్యతలు అప్పగించి గ్రామకమిటీ ద్వారా ఈ వ్యవహారం నడిపించివుంటే బాగుండేది. ఈ విషయంలో ఇరు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అయినట్లే. చాలా పంచాయతీల్లో పారిశుధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నా ఫలితం మాత్రం కానరావడం లేదు.

# నిర్వీర్యం చేస్తున్న సమాంతర వ్యవస్థ

**- గ్రామాలకు నేరుగా నిధులతోనే మార్పు - ఉపాధిహామిని గ్రామాభివృద్ధికి జోడించాలి**



**విజయవాడ:** గ్రామాల్లో ఎన్నికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఉన్నప్పటికి సమాంతర వ్యవస్థను నడపడం వల్ల గ్రామాల రూపురేఖలు మారడం లేదు. గతంలో జన్మభూమి కమిటీలను విమర్శించి న జగన్ ..తాను అధికారం చేపట్టాక వలంటీర్లను పెట్టి సర్పంచ్‌లను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. వైకాపా ప్రభుత్వం గొప్పగా చెప్పుకుంటున్న వలంటీర్ వ్యవస్థ సర్పంచ్‌ల బాధ్యతలను విస్మరించేలా చేయడమే గాకుండా..గ్రామాల్లో వారి అజమాయిషీ లేకుండా చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేలా చర్యలకు ఉపక్రమించడం లేదు. గ్రామాలకు ముఖ్యంగా సర్పంచ్‌లకు విధులు,నిధులు ఇస్తేనే ఇది సాధ్యమని గుర్తించాలి. గ్రామాలను యూనిట్‌గా చేసి కార్యక్రమాలను రూపొందించుకునే వెసలుబాటు సర్పంచ్‌లకు ఉండాలి. అప్పుడే పన్నుల వసూళ్లు మొదలు కార్యక్రమాల అమలు వరకు వారికి స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా ఉంటుంది. పనులు చేయని సర్పంచ్‌లను చట్టబద్దంగా శిక్షించేలా చట్టం రూపొందించారు. అలాగే కేంద్రం అమలు చేస్తున్న ఉపాధి హామీలో పారిశుధ్య పనులు చేర్చడంతో గ్రామ పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. గ్రామాల పరిధిలో అన్నీ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జరిగేలా చట్టసవరణ జరగాలి. గ్రామాల్లో జరిగే ప్రతి పని పంచాయితీల ఆధ్వర్యంలో జరిగేలా, దాని పరిధిలోనే అధికారులు పనిచేసేలా చూడాలి. అప్పుడే గ్రామాలు ఆర్థికంగా బలపడడంతో పాటు కార్యక్రమాలు ముందుకు సాగుతాయి. గ్రామాలు స్వయం సమృద్ధి సాధిస్తాయి. ఇకపోతే పారిశుధ్య పనుల్లో ఉపాధి కూలీల ఏర్పాటుతో పంచాయతీలకు ఆర్థికభారం తగ్గుతుంది. పంచాయతీలకు వచ్చే నిధులు, ఆదాయాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఉపాధిహామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న నిర్ణయంతోనే గ్రామాల్లో పారిశుధ్యం వెల్లివిరియనుంది. ఈ పథకంలో ఇప్పటి వరకు చేస్తున్న పనుల్లో గ్రామీణ పారిశుధ్యాన్ని జోడించడం ద్వారా గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టాలి. ఉపాధి హామీ పనుల్ని విస్తృతం చేయాలని, అందులో భాగంగా పంచాయతీల్లో పారిశుధ్య పనులను ఉపాధి కూలీలతో నిర్వహించడంపై నిర్నయం తీసుకోవాలి.కేంద్రం ఇందుకు ముందుకు రావాలి. ఫలితంగా ప్రస్తుతం గ్రామాల్లో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితుల్లో మార్పు రానుంది. వాస్తవానికి పంచాయతీలకు లభించే సాధారణ నిధుల నుంచి 30 శాతం వరకు పారిశుద్యానికి ఖర్చు చేయాలనే నిబంధన గతంలో ఉండేది. తర్వాత దాన్ని 50 శాతానికి పెంచారు. అంటే పంచాయతీకి వస్తున్న ఆదాయంలో సగం పారిశుద్యానికే వెచ్చిస్తున్నారు. ఫలితంగా గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగడంలేదు. అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయంతో పంచాయతీలు బలోపేతం కావడంతోపాటు వాటికి ఆర్థిక భారం కూడా తప్పుతుంది. కొత్తగా ఉపాధి కూలీలను పారిశుధ్య పనుల్లోకి తీసుకుంటే గ్రామాల్లో పేరుకుపోతున్న చెత్త నిల్వలను తరలించే వీలుంటుంది. పారిశుధ్య పనుల్లో ఉపాధి కూలీలను వినియోగించుకోవడం సహా అనేక విషయాల్లో రాష్ట్రాలతో ప్రభుత్వం చర్చించాలి. ఈ నిర్ణయంతో అటు కూలీలకు పని దొరకడంతో పాటు పల్లెలు పరిశుభ్రంగా మారే అవకాశం ఉంది. గ్రామాల పరిధిలో కూలీలకు ఏం పని చూపించాలని భావిస్తున్న ఉపాధి సిబ్బందికి అధికారుల నిర్ణయం ఊరటనిస్తోంది. కూలీలకు పల్లెల్లోనే పారిశుధ్య పనులు చూపించే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, పూడికతీత, భూములు చదును చేయడం, నీటి తొట్లు, పొలాల్లో కుంటలు, చెక్‌డ్యాంల నిర్మాణం తదితర పనుల ద్వారా ఉపాధి కూలీలకు పనులు కల్పించ వచ్చని పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో పారిశుధ్య పనులు చేయించాలనే ఆలోచన మంచి నిర్ణయమని సర్పంచులు సైతం అంగీకరిస్తున్నారు. పంచాయతీలకు ఆర్థిక భారం తప్పుతుంది. పంచాయతీ పారిశుధ్య పనులనూ పథకం పరిధిలోకి తీసుకొచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకోవడంతో కూలీలకు వంద రోజులు సమృద్ధిగా పనులు కల్పించవచ్చని ఉపాధి సిబ్బంది చెబుతున్నారు.

# నెరవేరని వ్యక్తిగత మరుగుదొడ్ల లక్ష్యం

**- ఆశించిన ఫలితం సాధించని పథకం - గ్రామాల్లో మరింతగా చైతన్యం రావాల్సిందే**

**కర్నూలు:** దేశవ్యాప్తంగా వ్యక్తిగత మరగుదొడ్ల నిర్మాణం కోసం నేటికీ స్పష్టత లేదు. ఇంతకాలం ప్రచారం చేసినా ఇంకా లక్ష్యం నెరవేరడం లేదు.గ్రామ సీమల్లోని 42 శాతం జనాభాకు నేటికీ మరుగుదొడ్లు కరవైన పరిస్థితిలో, కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలూ వాటి నిర్మాణ నిర్వహణల్ని ఓ సవాలుగా భావిస్తున్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కొన్ని జిల్లాల్ని ఓడీఎఫ్‌లుగా ప్రకటించింది. వార్డు కమిటీలు, స్వయంసహాయక సంఘాలు, పట్టణ సమాఖ్యల ఉమ్మడి కృషితో కొన్ని గ్రామాలు ఈ లక్ష్యం సాధించాయి.. కూలిపనులు చేసి సంపాదించిన సొమ్ముతో మరుగుదొడ్లు నిర్మించుకొని ఇతర ప్రాంతాలవారికి ఆదర్శ ప్రాయులయ్యారు.

అధికారుల కృషితోనే నియోజకవర్గంలో నూరు శాతంఓడీఎఫ్ దిశగా అడుగులు పడతాయి. సమీక్షలు, సమావేశాలు నిర్వహించి సర్పంచ్‌లను పురమాయించడంతో మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రజలు దృష్టి సారించారు. దీంతో గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలు ఉద్యమంలా సాగుతున్నాయి. ఓడీఎఫ్ సాధించేం దుకు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తూ సంక్షేమ పథకాలను కట్ చేస్తూ మరుగుదొడ్ల నిర్మాణాలను ఉద్యమంలా చేపట్టారు. ఆంధ్రప్రదేశ్‌లో 46శాతం ప్రజలు మరుగుదొడ్లు ఉపయోగిస్తున్నారు. దీనిఇకతోడు పరిశుభ్రతకు సంబంధించిన పనులు తమకు సంబంధిం చినవి కావన్న ధోరణిలో ప్రజలు ఉన్నారు. పరిశుభ్రతా సాధనలో భాగంగా, శౌచాలయ వ్యవస్థపై ఎనలేని కేంద్రం శ్రద్ధ చూపుతోంది. బహిరంగ మలవిసర్జన రహిత ఊళ్లు, ఇంటింటా మరుగుదొడ్లు' ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్యక్రమాలు చేపట్టి ఇప్పటికి మూడేళ్లు గడిచాయి. ఏపీ ప్రభుత్వం వివిధ విభాగాలవారితో ప్రచార బృందాల్ని ఏర్పాటుచేసి, మారుమూల గ్రామాలకీ పంపించీ అవగాహన పెంచేందుకు కృషిచేస్తోంది. ఏపీలోని అనేక గ్రామాలు బహిర్భూమి సమస్య నుంచి సంపూర్ణంగా బయట పడ్డాయని కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని పారిశుద్ధ్య మంత్రిత్వశాఖ ఇదివరకే వెల్లడించింది. మొత్తం 72లక్షల మరుగుదొడ్లు అవసర మైన ఏపీలో ఇప్పటికే 44.1 లక్షల నిర్మాణాలు పూర్తయ్యాయి. వాటి ఏర్పాటుతో పాటు వినియోగమూ ముఖ్యమంటూ వందల సంఖ్యలో సదస్సులు నిర్వహించారు. పాఠశాలల్లో మరుగదొడ్ల ఏర్పాటును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తొలి ప్రాథమ్యంగా ప్రకటించింది. ప్రభుత్వాల, ప్రజల ఆలోచనా ధోరణిని బట్టే శౌచాలయ నిర్మాణ పక్రియ ముందుకు సాగుతుంది. ఉమ్మడి భాగస్వామ్యమే స్వచ్ఛతను, శుభ్రతను సాకారం చేస్తుంది.అందుకు అనుగుణంగా అవసరమైతే కఠినచర్యలు తీసుకోవాలి. స్వచ్ఛతకు సంబంధించి ప్రజల్లో చైతన్యంతో పాటు కఠిన నిబంధనలు అమల్లోకి రావాలి. దీనిని తప్పనిసరి చేయడం ద్వారానే లక్ష్యం సాధించగలం.

# మిర్చి రైతును వెన్నాడుతున్న నష్టాలు

**నకిలీ విత్తన విక్రేతలపై చర్యలు శూన్యం**



**గుంటూరు :** మిర్చి రైతు కంట కన్నీరు కారుతోంది. కల్తీ, నకిలీలను సహించేదే లేదన్న ప్రభుత్వ పాలనలో వాటిని అమ్ముకొని రైతులను నిలువునా మోసం చేసిన కంపెనీలపై ఒక్క చర్య కూడా లేదు. కల్తీ మిర్చి నారు అమ్మిన నర్సరీలపై, డీలర్లపై కేసుల్లేవు. కంపెనీల నుండి నష్ట పరిహారం ఇప్పించాలని రైతులు రోడ్డెక్కితే పోలీస్ కేసులే తప్ప రైతులకు ఊరట దక్కలేదు.. కంపెనీలు, నర్సరీల నుండి పరిహారం ఇప్పించే బాధ్యత నుండి ప్రభుత్వం చేతులెత్తేసింది. మిర్చి రైతులు లబోదిబోమంటుండగా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదు. ఏటా నకిలీ, కల్తీ విత్తనాలు, నారు అమ్మిన వారిపై చర్యల విషయంలో ఇప్పటికీ తగిన విధానం లేకుండా పోయింది. కంపెనీలు, డీలర్ల మెడలు వంచి రైతులకు పరిహారం ఇప్పించాల్సిన సర్కారు మీనమేషాలు లెక్కిస్తోంది. నకిలీ కంపెనీలు స్వైర విహారం చేస్తున్నా ఊరూరా నెలకొల్పిన సచివాలయాలు, వలంటీర్లు, రైతుభరోసా కేంద్రాలు, పోలీసులు, విజిలెన్స్, ఇంటెలిజెన్స్ ఏంచేస్తున్నాయో తెలీదు. మిరప పండించిన రైతాంగం ఏటేటా కష్టాల సుడిగుండంలో చిక్కుకుంటోంది. కల్తీ విత్తనాలు, నకిలీ నారు, అంతుబట్టని తెగుళ్లు, అధిక వర్షాలు, వరదలు, మధ్య మధ్య వర్షాభావం కట్టకట్టుకొని ముప్పేట దాడి చేస్తున్నాయి. రైతులకు భారీ నష్టాలు మిగిల్చాయి. అచేతనావస్థలో పడ్డ లక్షలాది మంది రైతులు తమకు ప్రభుత్వమే దిక్కని వాపోతున్నారు. రాష్ట్రంలో సాగయ్యే వాణిజ్య పంటల్లో పత్తి తర్వాత అధిక విస్తీర్ణంలో వేసేది మిర్చినే. ఒక ఎకరాలో మిర్చి సాగుకు కనీసం రూ.లక్ష వరకు పెట్టుబడి అవుతుంది. అదే కౌలు రైతులకైతే ఇంకా అదనం. ఎకరాకు రూ.లక్ష వేసుకున్నా తక్కువలో తక్కువ రూ.2 వేల కోట్ల పెట్టుబడి నష్టం. ఉత్పత్తి నష్టాన్ని అంచనా వేస్తే రైతులకు జరిగిన నష్టం కొన్ని రెట్లు ఎక్కువ.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101